జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 24 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 7



## ఐటీసీ సేవలు భేష్...

గిరిజన పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం ,ఐటీడీఏ పీవో రాహుల్



2 లో..

# ప్రయాణం... కాదాదు ప్రమాదం

## కూలీల ప్రాణాలతో ఆటోల చెలగాటం
## మినీ బస్సులను తలపిస్తున్న ఆటోలు
## ఏజెన్సీ వ్యాప్తంగా ఇదే తంతు

వారంతా రెక్కడితే గాని డొక్కా ఆడని నిరుపేద కూలీలు. నిత్యం పొట్టకూటి కోసం దూర గ్రామాలకు పనులు చేసుకోవడానికి ప్రయాణాలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆటో, బొలెరో వాహనాల డ్రైవర్స్ పరిమితికి మించి కూలీలను తరలిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. భద్రాచలం ఏజెన్సీలోని చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాలలో నిత్యం కనిపించే ఇటువంటి ఘటనలపై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం..

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి



2 లో..

## రెండు వారాల్లో ఎక్స్టర్నల్ ఉద్యోగ నియామక ప్రక్రియ పూర్తి చేయాలి

-త్వరలోనే 599 మంది ఎక్స్టర్నల్, 300 మందికి నియామక పత్రాల అందజేత

-రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భర్తీ ప్రక్రియ మరింత వేగవంతం

-భూగర్భ గనుల్లో పనిచేసే సీనియర్ కార్మికులకు ప్రమోషన్లలో న్యాయం జరిగేలా చర్యలు: సీఎండీ ఎన్.బలరామ్




2 లో...

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం



7 లో...

## ఏసీబీ వలలో చిక్కిన అవినీతి అధికారి

- రూ. 26వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజు



2 లో...

## నేడు విద్యుత్ అంతరాయం

**టేకులపల్లి, అక్టోబర్ 23,ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలలో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని బొమ్మనపల్లి ఏఈ బుజ్జి కన్నయ్యతెలిపారు.వారు మాట్లాడుతూ 33/11కేవీలైన్స్ నందు పగిలిదెబ్బ తిన్న ఇన్సులేటర్ల రీప్లేస్మెంట్ పనులు చేయనున్న నేపథ్యంలో గురువారం ఉదయం9గంటలనుండి 1గంటలవరకుఅంతరాయం ఉంటుందనిబొమ్మనపల్లి ఏ.ఈ బుజ్జికన్నయ్యరైతులకు,గ్రామస్తులకు,వినియోగదారులకు తెలియపరిచారు.

## రెండు వారాల్లో ఎక్స్ ట్రనల్ ఉద్యోగ నియామక ప్రక్రియ పూర్తి చేయాలి

**కొత్తగూడెం (సింగరేణి), అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:**



సింగరేణిలోని వివిధ ఖాళీలకు నిర్వహించిన ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించి 599 పోస్టుల నియామక ప్రక్రియనురెండువారాల్లోపూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎండీ ఎన్.బలరామ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 272 పోస్టులకు గురువారం (24వ తేదీ) నుంచి సర్టిఫికేట్ వెరిఫికేషన్ మొదలవుతున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఆయన అధికారులతో హైదరాబాద్సింగరేణిభవన్నుంచివీడియోకాన్ఫరెన్స్ద్వారాకీలకసమీక్షనిర్వహించారు.వీలైనంతత్వరగాపారదర్శకంగాసర్టిఫికేట్ వెరిఫికేషన్,మెడికల్ పరీక్షలు పూర్తి చేసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 300 మంది కారుణ్య నియామక అభ్యర్థులకు కూడా నియామక పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ ఏడాది ఎక్స్టర్నల్ పద్ధతిలో నిర్దేశించుకున్న 599 పోస్టులను తొలిసారిగా ఆన్లైన్ పద్ధతిలో అత్యంత పకడ్బందీగా నిర్వహించామని, అలాగే సర్టిఫికేట్ వెరిఫికేషన్ను కూడా పకడ్బందీగా చేపట్టాలన్నారు. అలాగే ఇంటర్నల్ రిక్రూట్మెంట్ ద్వారా ఖాళీలను గుర్తించి నియామకాలను చేపట్టాలన్నారు. కంపెనీలో పెద్దసంఖ్యలో మహిళా ఉద్యోగులు చేరుతున్ననేపథ్యంలో వారి సేవలను గనుల్లోసమర్థవంతంగావినియోగించుకునేందుకుప్రణాళికలురూపొందించాలని సూచించారు. కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాల్లో చేరే వారిని భూగర్భ గనుల్లో విధులు నిర్వహించేందుకు విధి విధానాలను త్వరగా తయారు చేయాలని స్పష్టం చేశారు. మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా ఉత్పాదకతను పెంచడానికి అవకాశం ఉంటుందని, ఈ దిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు.సుదీర్ఘ కాలంగా భూ గర్భ గనుల్లో పని చేస్తున్న సీనియర్ కార్మికులకు పదోన్నతుల్లో ఇబ్బందులు లేకుండా చూడాలని,అదేసమయంలోకొన్నిఏరియాల్లోఖాళీలు లేకపోవడం వల్లకొన్నివిభాగాల్లోకార్మికులకుప్రమోషన్లుదక్కనివిషయంపైఅధ్యయనం చేసి తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నూతనంగా ఉద్యోగాల్లో చేరినకార్మికులుగైర్హాజరుకాకుండాచూసేందుకుఅన్నిఏరియాల్లోనూకౌన్సిలింగ్ ప్రక్రియను మళ్లీ ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి భవన్ నుంచి జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం (ఐఆర్, పీఎం) కవితా నాయుడు, కొత్తగూడెం జీఎం (వెల్ఫేర్, ఆర్సీ) శామ్యూల్ సుధాకర్, జీఎం (ఎంఎస్) సురేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో చిక్కిన అవినీతి అధికారి

**పాల్వంచ, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:**

ఏసీబీ వలలో ఓ అవినీతి తిమిగలం చిక్కింది. పాల్వంచ టౌన్ –1 విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ గా నాగరాజు పని చేస్తున్నాడు. రూ. 26వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాల్వంచ మున్సిపాలిటీ పరిధి కరకవాగు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నూతన ఇంటి నిర్మాణం చేస్తున్నాడు. ఈ నిర్మాణ పనుల్లో భాగంగా దగ్గరలో ఉండే తన బంధువు ఇంటి నుంచి కరెంట్ ను తీసుకొని వాడుకుంటున్న క్రమంలో పాల్వంచ టౌన్ –1 విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజు సమాచారం తెలుసుకొని విద్యుత్ శాఖకు సంబంధించిన ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కరెంట్ వాడుకోవడంతో బాధితుడిపై విద్యుత్ శాఖ నియమాల ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించాడు. తన నూతన ఇంటి నిర్మాణానికి విద్యుత్ సరఫరాకు కరెంట్ మీటర్ కేటాయించాలని బాధితుడు కోరినప్పటికీ ముందుగా అక్రమంగా కరెంట్ వాడినందుకు కేసు నమోదు చేస్తామని, లేదంటే లంచం ఇవ్వాలని నాగరాజు డిమాండ్ చేశాడు. రూ. 68వేలు లంచం డిమాండ్ చేయడంతో అంత ఇవ్వలేమని రూ.26 వేల ఇస్తామని ఒప్పుకున్నారు. విద్యుత్ అధికారికి లంచం ఇవ్వడం ఇష్టం లేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. బుధవారం ఉదయం బాధితుడు వద్ద రూ.26 వేలు లంచం తీసుకుంటున్న క్రమంలో రెడ్ హ్యాండెడ్ గా విద్యుత్ ఉద్యోగి నాగరాజుని అదుపులోకి తీసుకున్నారు. నాగరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. ఏసీబీ డీఎస్పీ వెంట సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలపై కూనంనేని ప్రత్యేక నజర్

**– నియోజకవర్గానికి మంజూరైన ఈఎస్ఐ ఆస్పత్రి**

**– పాల్వంచ ఆస్పత్రి వందపడకలుగా 'అప్ గ్రేడ్'కు అనుమతులు**

**– కొత్తగూడెం ఆస్పత్రికి మరో ఐదు దయాలసిస్ మిషన్లు**

**– ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే కూనంనేని**



**పాల్వంచ, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:**

నియోజకవర్గపరిధిలోని ప్రభుత్వవైద్యశాలలపై కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు ప్రత్యేక దృష్టి సారించారు. ఆస్పత్రుల్లో కావాల్సిన మౌలిక వసతులు, వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ, భవనాలు వంటి సమస్యల పరిష్కారంకోసం నిరంతరం చేస్తున్న కృషి ఫలితాన్ని ఇస్తోంది. ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా, పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి ప్రస్తుతం 50పడకల ఆస్పత్రిగా కొనసాగుతుండగా రోగుల సంఖ్యకు అనుగుణంగా వంద పడకల ఆస్పత్రిగా మార్చాలని పలు మార్లు సంబంధిత మంత్రులపై వత్తిడి తెచ్చి సంప్రదింపులు జరిపిన ఫలితంగా వంద పడకల ఆస్పత్రిగా మార్చేందుకు అనుమతులు లభించాయి. అదేవిధంగా కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రిలో ఐదు డియాలసిస్ మేషన్లు అందుబాటులో ఉండగా మరో పది మిషన్లు మంజూరు చేయాలనీ ఎమ్మెల్యే కోరడంతో మొదటివిడతగా ఐదు మిషన్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో కొత్తగూడెం ఆస్పత్రిలో పది మిషన్లు డయాలసిస్ రోగులకు అందుబాటులోకి రానున్నాయి. జిల్లా, నియోజకవర్గ కేంద్రంలో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని పలు మార్లు సంబంధిత మంత్రులపై వత్తిడి తెచ్చిన ఫలితంగా ఈ ఆస్పత్రి ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసిన ప్రభుత్వం అందుకు సంబందించిన ఉత్తర్వులు జారీ చేసింది. ఆస్పత్రుల్లో మందుల, వైద్య పరికారాల కొరతను గుర్తించి సంబంధిత ప్రతిపాదనలు వైద్యశాఖకు సమర్పించడంతో వాటిని సమకూర్చేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి జరుగుతోందని, పేదలకు మెరుగైన ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. పాల్వంచ ఆస్పత్రి అప్ గ్రేడేషన్, కొత్తగూడెం ఆస్పత్రిలో డయాలసిస్ మిషన్లు పెంపు, ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు తదితర అనుమతులు లభించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని కూనంనేని తెలిపారు.

# ఐటీసీ సేవలు భేష్



**గిరిజన పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**

**భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం ,ఐటీడీఏ పీవో రాహుల్**

**భద్రాచలం ,అక్టోబర్ 23,ప్రజాజ్యోతి:**

భద్రాచలం గిరిజన గురుకులంలో బాలికల సౌకర్యార్థం రూ.26 లక్షలతో ఐటీసీ భద్రాచలం నిర్మించిన టాయిలెట్స్ ను భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శ్రీ రాహుల్ ఐఏఎస్ తో కలిసి బుధవారం సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. తొలుత గురుకులం ప్రాంగణముకు చేరుకున్న ఎమ్మెల్యే, పిఓ, ఐటీసీ అధికారులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ బాలికలు ఘన స్వాగతం పలికారు. అనంతరం టాయిలెట్స్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన గురుకులాల ఆర్.సి కె నాగార్జున రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. భద్రాచలం గిరిజన గురుకుల విద్యా సంస్థ అభివృద్ధికి తన వంతు సహకారం చేస్తానని హామీ ఇచ్చారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. గిరిజన పిల్లలు ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని ఆకాంక్షించారు. గిరిజన విద్యపై తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తోందని తెలిపారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఏఎస్ మాట్లాడుతూ...గిరిజన గురుకులాల్లో నాణ్యమైన విద్య అందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. త్వరలోనే ఇంకా వినూత్న మార్పులతో చక్కని విద్యను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. పాఠశాల, కళాశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. గిరి బిడ్డలు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి కష్టపడి చదవాలని సూచించారు. భద్రాచలం ఐటిసి పి.ఎస్.పి.డి యూనిట్ హెడ్ శైలేందర్ సింగ్, జనరల్ మేనేజర్ (హెచ్ ఆర్) పి.శ్యామ్ కిరణ్ మాట్లాడుతూ...తమ సంస్థ తరపున భద్రాచలం గిరిజన గురుకులంకు అనేక రకాల సహకారం అందజేశామని, భవిష్యత్తులో కూడా సేవలందిస్తామని తెలిపారు. పిల్లలు ఐటీసీ కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తద్వారా బంగారు భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు. ఎంబిబిఎస్ సీట్లు సాధించిన బాలికలను ఈ సందర్భంగా శాసనసభ్యులు, ఐటీడీఏ పీవో తదితరులు అభినందించి సన్మానం చేశారు. చదరంగం క్రీడలో రాణిస్తున్న ధనుశ్రీకి ఐటీసీ రూ.25వేల స్కాలర్షిప్ ను అందజేసింది. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి కె నాగార్జున రావు , ఐటీసీ బీపీఎల్ మేనేజర్ చెంగల్ రావు, ఐటీసీ ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ ,భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఏ పద్మావతి, భద్రాచలం గురుకుల ఆర్ జె సి ప్రిన్సిపాల్ రమాదేవి, కృష్ణసాగర్ గురుకులం కాలేజీ ప్రిన్సిపాల్ ఎం. దేవదాసు, కళాశాల, పాఠశాల స్టాఫ్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణం... కారాదు ప్రమాదం

**భద్రాచలం, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి**

ప్రైవేటు వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులతో ప్రయాణాలు సాగుస్తుండడం, సదరు ప్రయాణాల కారణంగా ప్రమాదాల బారిన పడడం నిత్యం జరుగుతూనే ఉంది. బుధవారం భద్రాచలం ఏజెన్సీలోని భద్రాచలం, చర్ల ప్రధాన రహదారిపై ఓ ప్రైవేట్ వాహనం 50 మందికి పైగా రోజువారి కూలీలను తరలిస్తున్న ఘటన ప్రజాజ్యోతికి ఎదురైంది. పరిమితికి మించి ప్రయాణికులతో వాహనాలు నడపడం ప్రమాదకరమని తెలిసిన.., పలువురు డ్రైవర్లు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. 50మందికి పైగా కూలీలతో వెళుతున్న ప్రైవేటు వాహనం నడిపే డ్రైవర్ ఏ మాత్రం ఆదమరిచిన కూలీల ప్రాణాలు అంతే సంగతులని చెప్పనవసరం లేదు. ఇటువంటి సంఘటనలు భద్రాచలం ఏజెన్సీలో నిత్యం జరుగుతూనే ఉండగా అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అరలక్షకు పైగా ఆటోలు**

భద్రాచలం ఏజెన్సీలోని మారుమూల గ్రామాల నుంచి రాకపోకలు సాగించేందుకు వీలుగా ఆర్టీసీ పరంగా సరిపడా బస్సులు లేవు. ఇప్పటికీ కొన్ని పల్లెలకు బస్సులు నడవలేని పరిస్థితి ఉంది. దీంతో ఆయా ప్రాంతాల నుంచి వెళ్లేవారు నిత్యం ఆటోలు, జీపులపై ఆధారపడుతున్నారు. గత ఐదేళ్లతో పోలిస్తే ఆటోల సంఖ్య 30 శాతానికి పైగా పెరిగింది. వీటితోపాటు భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి సైతం పలు టాటా మ్యాజిక్ లు రోజు భద్రాద్రి ఏజెన్సీ రోడ్లపై పరుగులు పెడుతుంటాయి. ఒక భద్రాద్రి ఏజెన్సీలోనే సుమారు అరలక్షల పైగా ఆటోలు, ప్రైవేటు వాహనాలు ఉన్నట్లు తెలుస్తుంది. వీటికి తోడు భద్రాద్రి ఏజెన్సీలోని ఇసుక లారీల బెడద ఉండనే ఉంది.

**అంతటా ఉల్లంఘన**

ప్రైవేటు వాహనాల్లో ప్రయాణికులను తరలించేందుకు పలు నిబంధనలు ఉన్నాయి. ఆటో, సదరు ప్రైవేటు వాహన సామర్థ్యం ప్రకారం ముగ్గురు, ఐదుగురు చొప్పున ప్రయాణికులను తీసుకెళ్లవచ్చు. జీపుల్లోనూ ఆరుగురికి మించి ఎక్కించరాదు. ఇందుకోసం సంబంధిత వాహనాలపై నలుపురంగుతో ప్రయాణికుల సంఖ్య రాసి ఉంటుంది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా తప్పనిసరిగా నిబంధనలు పాటించాల్సిన ఆటోవాలాలు ఏమాత్రం లెక్కచేయట్లేదు. ముగ్గురిని తరలించాల్సిన ఆటోలో పది మందిని, ఐదుగురును తరలించాల్సిన వాటిల్లో 15 మందిని తీసుకెళ్తున్నారు.

**దృష్టి అవసరం**

గ్రామీణ ప్రాంతాల్లో నడిచే ఆటోల్లో ఎక్కువగా సౌండ్ సిస్టంలు ఏర్పాటు చేస్తున్నారు. పాటలు వినే ఆసక్తిలో డ్రైవింగ్ పై దృష్టి పెట్టట్లేదు. వెనుకాల నుంచి వచ్చే వాహనాలు ఓవర్ టెక్ చేసేందుకు శబ్దం వేసినా వినపడని పరిస్థితులు ఉంటున్నాయి. అంతేకాకుండా ఆటో వెనుకాల నుంచి వచ్చే వాహనాలు కనిపించేలా వెనుక భాగంలో ఎలాంటి ఫ్లెక్సీలు, చిత్రాలు ఏర్పాటు చేయకూడదు. కొందరు ఆటోవాలాలు వాహనం వెనకాల పూర్తిగా మూసి ఉంచితే మరికొందరు తమకు ఇష్టమైన హీరోలు, సినిమాల పోస్టర్లు వేస్తున్నారు. ఇటువంటి విషయాలపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

# ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే మీ ఎమ్మెల్యే మీ ఊరికి





**చంద్రుగొండ, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:** ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మీ ఎమ్మెల్యే మీ ఊరికి కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ తెలిపారు. బుధవారం చంద్రుగొండ మండలంలో ఎమ్మెల్యే జారే విస్తృత పర్యటన చేసి 22 కల్యాణ లక్ష్మి, 10 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మండల పరిధిలోని శీతాయిగూడెం, దామరచర్ల, అయ్యన్నపాలెం ,రాజీవ్ నగర్, చంద్రుగొండ,తిప్పనపల్లి,రేపల్లెవాడ,తుంగారం, పోకల గూడెం, మంగయ్య బంజర, రావికంపాడు గ్రామాలలో పర్యటించి కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇంటింటికి వెళ్లి అందజేసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలు తెలుసుకునేందుకే ఆ గ్రామాలలో మంజూరైన సీఎంఆర్ఎఫ్,కల్యాణలక్ష్మి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. గతంలో తాసిల్దార్ కార్యాలయం లేదా ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులను పిలిపించి చెక్కులు అందజేసే విధానానికి బదులుగా ఆయా గ్రామాలకు వెళ్ళటం ద్వారా ఆ గ్రామాలలోని సమస్యలను తెలుసుకోవచ్చని అందుకనే ఈ వరవడిని ఎంచుకున్నట్లు తెలిపారు. దామరచర్ల నుండి సీతయ్య గూడెం వెళ్ళు మార్గంలో ఎద్దుల వాగు పై ఉన్న లో లెవెల్ బ్రిడ్జి స్థానంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ఒక కోటి అరవై లక్షలు మంజూరయ్యాయని త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. తరచుగా ప్రమాదాలకు గురవుతున్న మద్దుకూరు, దామరచర్ల మూల మలుపులు వద్ద తగు చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. అనంతరం ఇటీవల భద్రాద్రి జిల్లా విశాఖ కమిటీ సభ్యులుగా ఎన్నికైన బొర్రా సురేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జిల్లా రైతు సమితి సభ్యులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు భోజ్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దారం గోవిందరెడ్డి, సారేపల్లి శేఖర్, సయ్యద్ రసూల్ , గాదే శివప్రసాద్, గుగులోతు బాబు, నరసింహారావు, అన్వర్, బుంగ శ్రీను ,బడుగు శంకర్, అంతటి రామకృష్ణ , వసీం పాషా ,కడియాల పుల్లయ్య,ఆలకుంట రాందాస్, బొర్రా లలిత కృష్ణ వేణి,రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే వారికి పదవులు వాటంతటవే వస్తాయి: ఎమ్మెల్యే జారే



**చంద్రుగొండ, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:** పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు అవే వస్తాయని అశ్వరావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ అన్నారు. బుధవారం చంద్రుగొండ మండలం దామరచర్ల ఫంక్షన్ హాల్లో ఇటీవల జిల్లా దిశా కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడిన బొర్రా సురేష్, లలిత దంపతులను ను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపియంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి పదవులు వాటి అంతట అవే వస్తాయని తెలిపారు. బొర్రా సురేష్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని కితాబులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దారం గోవిందరెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్య నాయక్, గుగులోతు బాబు, సారేపల్లి శేఖర్ ,ఫజల్ భక్ష్, నరసింహారావు ,అన్వర్, బుంగబాబు, కృష్ణవేణి, రుక్మిణి, ఆలకుంట రాందాస్, కడియాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**టేకులపల్లి, అక్టోబర్23,ప్రజాజ్యోతి :** మండలంలోని గోలియాతండ గ్రామ పంచాయతీ గోలియాతండలో డిఎంఫ్ టి నిధుల నుంచి మంజూరు అయినా 10లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై,సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.ఆయా ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తాము అని అన్నారు. వర్షాలు కురవడం వలన వరద ప్రవాహానికి కొట్టకపోయిన రోడ్లను వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులు సూచించారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో 6 గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో రవీందర్ రావు, ఎంపీవో గణేష్ గాంధీ, సిఐ సురేష్, బోడు ఎస్ఐ శ్రీకాంత్, కార్యదర్శి వీ.ప్రశాంత్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య దేవా, మాజీ సర్పంచ్ బోడ నిరోషా,కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ ఉపాధ్యక్షులు బండ్ల రజిని ,బోడ సరిత, బండ్లశ్రీనివాస్, ఇస్లావత్ రెడ్యానాయక్, ఈది గణేష్,సంజయ్, మంగీలాల్ నాయక్, సర్దార్, రవి,సామినేని సాయి,అఫ్రోజ్ పాషా, మధురెడ్డి, శంకర్, రేఖ శివాజీ, పోషాలు, ఉండేటి ప్రసాద్ పాల్గొన్నారు.

# విద్యార్థులు బహుళ విషయాలపై అవగాహన కలిగి ఉండాలి



**చంద్రుగొండ, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:** విద్యార్థులు బహుళ విషయాలపై అవగాహన కలిగి ఉండాలని షీటీం ఏర్పాటు చేసిన జూమ్ మీటింగ్లో డిఎస్పి అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ సెయింట్ జోసఫ్ విద్యార్థులు పాల్గొనగా చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న,సిబ్బంది హాజరయ్యారు. ప్రధానంగా విద్యార్థినీ విద్యార్థులు సైబర్ క్రైమ్, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు సంబంధ పదార్థాలైన గంజాయి ,నిషేధిత గుట్కాలు తీసుకోవడం ద్వారా వచ్చే అనర్థాలను తెలియజేశారు. ఈవిటీజింగ్ చేసేవారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై గంజి స్వప్న తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సీపాల్ లత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రాజశ్యామలాంబ సహిత శత చండీ యాగంలో పాల్గొన్న కొత్వాల



**పాల్వంచ, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని బసవతారక కాలనీలోని హెచ్ – కన్వెంక్షన్ హల్ లో గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్. సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ రాజశ్యామలంబ సహిత శత చండీ పూర్వక మహా సుదర్శన యాగం బుధవారం నాల్గవ రోజు పూజలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలలో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాల్వంచ పట్టణానికి చెందిన కందాల ఆనంద్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో 40మంది పూజారులు ఈ యాగ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వరరావు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, కాపర్తి వెంకటా చారి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించిన వేళ ...!

## క్రీడాకారిణికి ఆర్థిక సహకారం



**భద్రాచలం, అక్టోబర్ 23 , ప్రజాజ్యోతి:** ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో భద్రాచలానికి చెందిన ఎస్ కె అఫ్రీన్ జావిలన్ త్రో లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమస్థానంలో నిలిచింది. త్వరలో ఒ రిస్సా భువనేశ్వర్ లో జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం దక్కింది. అఫ్రీన్ తండ్రి మస్తాన్ వలి నిరుపేద ఆటో డ్రైవర్ కావడంతో పాపను భువనేశ్వర్ పంపించలేని ఆర్థిక దుస్థితిలో ఉన్నాడు. ఈ విషయాన్ని తెలుగుదేశం నాయకులు యస్ కె అజీమ్ భద్రాచలం రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు ప్రముఖ ఐటిసి పిఎస్ పిడి కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, లక్ష్మి దంపతుల దృష్టికి తీసుకువెళ్లడంతో ఖర్చుల నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయాన్ని బాలికకు అందజేశారు. అంతేకాకుండా ఆ బాలికను ఘనంగా సత్కరించారు. అఫ్రిన్ జాతీయ స్థాయిలో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారునిగా గెలుపొందాలని పాకాల దుర్గాప్రసాద్ దంపతులు ఆకాంక్షించారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:** భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## కేటీఆర్ కలిసిన బిఆర్ఎస్ నేతలు



**భద్రాచలం, అక్టోబర్ 23 ప్రజాజ్యోతి:**
భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో భద్రాచలానికి చెందిన నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణలు బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. కేటీఆర్ ను శాలువాతో సత్కరించి భద్రాద్రి రామయ్య ప్రసాదం, ప్రతిమను అందజేశారు. అనంతరం నియోజకవర్గంలో స్థానిక పరిస్థితులు, పార్టీ పరిస్థితులపై చర్చించారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చిన బీఆర్ఎస్ విజయం సాధించేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

## అగ్ని బాధిత కుటుంబానికి నిత్యాసరాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే



**భద్రాచలం అక్టోబర్ 23 ప్రజా జ్యోతి:**
దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామ పంచాయతీ పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులు వాగే సత్యం కుటుంబానికి భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ అందించిన నిత్యావసర వస్తువులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్ రావు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భీమవరపు వెంకటరెడ్డి, తెల్లం నరేష్, వాగే ఖాదర్ బాబు, కృష్ణమూర్తి, వాగే రాజేశ్వరి, గజేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గుణాత్మక విద్యను పెంపొందించుకోవాలి

**–పాఠశాలల సందర్శనలో ఎంఈవో రమా**



**భద్రాచలం, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:**
విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడానికి ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పనిచేయాలని భద్రాచలం ఎంఈవో తోటమళ్ల రమా అన్నారు. బుధవారం పట్టణంలోని జగదీష్ కాలనీ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఏ–1 పరీక్షల తీరును గమనించారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఉపాధ్యాయులందరూ ప్రతిరోజూ డైరీ రాయడాన్ని అభినందించారు. విద్యార్థుల ఆన్లైన్ అటెండెన్స్ నిర్వహణ బాగుందని, ఉపాధ్యాయులు ఉదయం 10 గంటల్లోగా ఎస్ఆర్ఎస్ అటెండెన్స్ ను నమోదు చేయాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల హెచ్ఎం రాజా శ్రీనివాస్ ను అభినందించారు .మండలంలో అన్ని పాఠశాలలు తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజా శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లైన్ మెన్ కు సన్మానం



**భద్రాచలం, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి)**
బదిలీపై వెళ్లిన కరెంటు లైన్ మెన్ ఏ జగన్మోహన్ రెడ్డిని బుధవారం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ 4వ వార్డు సభ్యులు బండారు శరత్ బాబు మాట్లాడుతూ వార్డు పరిధిలో కరెంటు విషయంలో ఏ సమస్య వచ్చినా జగన్మోహన్ రెడ్డి సత్వరమే స్పందించి సమస్యను పరిష్కరించే వారని అన్నారు.అనంతరం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తన ఉద్యోగ వృత్తి రీత్యా తాను పనిచేశానని,భద్రాచలం ప్రజల ఆదరాభిమానాలు మరువలేనివని అన్నారు ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ఇజ్జడా రాంప్రసాద్, పద్మనాభుని రవికుమార్, కోటగిరి వెంకటేశ్వరరావు, పసుపులేటి వెంకటేష్, పసుపులేటి సత్యనారాయణ, అనుముల గంగాధర్ రావు, కే మల్లేశ్వరరావు, బోళ్ళ వెంకట్రావు, ఎస్ శేషగిరిరావు, శేషం వెంకట్, బోడాల సంపత్, పి శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కల్లోజి మాతృమూర్తి మరణం పట్ల సంతాపం తెలిపిన కొత్వాల





**పాల్వంచ, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:**
కొత్తగూడెం ప్రముఖ జర్నలిస్ట్ కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి ఇటీవల మరణించారు. బుధవారం లక్ష్మిదేవిపల్లి మండలంలోని హేమచంద్రాపురం గ్రామంలోని ఆమె స్వగృహంలో చిత్రపటానికి డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు నివాళులర్పించారు. శ్రీనివాస్ కు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు.

**– పాల్వంచ క్రషర్ యజమాని దశదిన కర్మల్లో పాల్గొన్న కొత్వాల**

పాల్వంచ క్రషర్ యజమాని పచ్చవ వెంకటరత్నం ఇటీవల మరణించారు. బుధవారం స్థానిక లారీ అసోసియేషన్ హాల్ లో ఆయన దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, కొత్తగూడెం మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్స్ లోని సమస్యలోని పరిష్కరించాలి

**మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరిశేఖర్**



**భద్రాచలం, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:**
జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్ లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం భద్రాచలం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు పట్టణ అధ్యక్షులు శనగ అర్జున్ అధ్యక్షతన జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఎస్సీ హాస్టల్ ల సమస్యలు ఎన్ని ప్రభుత్వాలు మారిన ఏ మాత్రం మెరుగుపరడటం లేదన్నారు. జిల్లాలో ఉన్న అన్ని హాస్టల్ లలో బాలికలు బాత్ రూమ్ డోర్లు లేక భవనాలు పాతవి అవటంవల్ల ఎక్కడికి అక్కడే పెచ్చులు ఊడి ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. హాస్టల్స్ లో ఉన్న సమస్యలను తక్షణమే సంబంధించిన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రవి కందుల పాపయ్య శ్రీను దేవరాజ్ శనిగిరి చిట్టిబాబు కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు



**టేకులపల్లి, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:**
మండల కేంద్రంలోని బోడు సెంటర్ నందు ట్రాఫిక్ అంతరాయాన్ని కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బుధవారం వ్యాపారులకు ఎంపీడీవో రవీందర్ రావు తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ రోడ్లను ఆక్రమించుకొని కిరాణం, టీ, బేకరీ, ఫ్రూట్, కూరగాయల వ్యాపారం చేస్తున్న దుకాణం యాజమాన్యలు అందరూ ప్రభుత్వం నియమ నిబంధనలను ఉల్లంగించి ఆర్&బి రోడ్డు మార్కింగ్ దాటి బహిర్గతంగా వ్యాపారం చేస్తూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ముందస్తు హెచ్చరిక దుకాణ యజమానులకు జారి చేశారు. ఏ దుకాణదారులైన వినకుండా ఆర్ &బి రోడు దాటితే దుకాణంలో ఉన్నటువంటి సామాన్లను సీజ్ చేసి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## ప్రతి మహిళకి బతుకమ్మ చీరలు అందించాలి

**చర్ల, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ఘనంగా జరుపుకొని బతుకమ్మ పండుగ నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలలో వృద్ధులకు, వయోజనాలకు ప్రతి ఒక్కరికి బతుకమ్మ చీర కానుకగా ఇచ్చేది. ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 500 రూపాయలు ప్రతి మహిళకి ఇస్తానము , చీరలు ఇవ్వాము చెప్పిన ప్రభుత్వం ,నేడు కేసీఆర్ బాటనే పట్టి చీరల పంపిణీ కార్యక్రమం గొప్పదిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియజేశారు. పండగ నాడు అందాల్సిన చీరలు పండగ అయిపోయినంక ఇవ్వడం చాలా విడ్డూరంగా ఉన్నదని మహిళలు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేస్తున్నారు అని తెలిపారు. కెసిఆర్ హయాంలో ఆర్డర్ చేసిన బతుకమ్మ చీరాలనే మళ్లీ ఇస్తూ కొత్తగా డ్వాక్రా సంఘంలో ఉంటేనే చీరలు ఇవ్వాలని షరతును సరైన పద్ధతి కాదని, పాత విధానం కొనసాగించాలని, రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళకు ఎటువంటి షరతులు లేకుండా చీరలు పంపిణీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం కాకి అనిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# పలు సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం





**బూర్గంపాడు, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి**

బూర్గం పహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం ,నకిరేపేట, టేకుల చెరువు గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 30 లక్షల రూపాయల విలువగల సిసి రోడ్లును పినపాక నియోజక వర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు.

**పలు సమస్యలపై తక్షణ పరిష్కారానికి కృషి...**

లక్ష్మీపురం గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభించిన అనంతరం గ్రామస్తులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు తక్షణమే సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా సమస్య పరిష్కరించాలని కోరారు. గ్రామంలో పలు సిసి డ్రైన్లు విద్యుత్ స్తంభాల కొరత వంటి విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే పంచాయతీరాజ్ డి వెంకటేశ్వరావుని పిలిచి నోట్ చేసుకొని తక్షణమే సిసి డ్రైన్లు, సిసి రోడ్ మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లక్ష్మీపురం పలు గ్రామాలకు ప్రధాన కూడలి అయినందున ఆర్టీసీ బస్సు లు ,ఎక్స్ప్రెస్ ఆగడం లేదని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే భద్రాచలం డిపో మేనేజర్ కి చరవాణి ద్వారా పలు గ్రామాల కు ప్రధాన కూడలి అయిన లక్ష్మీపురంలో రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు దీంతో గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పీడీఎస్యు 50ఏళ్ల వసంతం సభను జయప్రదం చేయండి

**టేకులపల్లి, అక్టోబర్23,ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండల కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 25వ తేదీ న వరంగల్ పట్టణంలో జరుగు పిడిఎస్యు 50 ఏళ్ళ పోరాట స్ఫూర్తి సభని విజయవంతం చేయాలనీ విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ..అక్టోబర్ 12 వతేదీ 13వతేదీలా నాటికి పిడిఎస్యు ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయినందున ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఉద్భవించిన విప్లవ విద్యార్థి సంస్థ గత 50 ఏళ్లుగా శాస్త్రీయ విద్యాసాధనకై, సమ సమజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమిస్తుందిఅని అన్నారు. విద్యా రంగంలో సమస్యల పరిష్కారం కొరకు, విద్యాలయాల్లో కనీస మౌలిక వసతుల ఏర్పాటుకై, విద్య వ్యాపారీకరణ, కాషాయికరణను వ్యతిరేకిస్తూ అవిరామంగా పోరాటాలను నిర్వహిస్తున్నాం అని అన్నారు. ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో పని చేస్తున్న సంస్థ తొలినాళ్ళలో జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, చేరాలు లాంటి ఎంతో మంది విద్యార్థులు న్యాయ పోరాటానికి అమరులయ్యా రు.నేటి రెండు తెలుగు రాష్ట్రాలతోనే కాకుండా సోదర విప్లవ విద్యార్థి సంస్థలతో కలిసి దేశ వ్యాప్తంగా విద్యారంగం సమస్యలపై,సమాజంలో జరుగుతున్న సామాజిక పోరాటాలలో భాగస్వామ్యం అవుతుంది అని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తం గా పెరిగిపోతున్న బ్రాహ్మణీయ హిందుత్వ భావజాల పాసింజంకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నాము. ఈ క్రమంలో మరింత ఉత్సాహంతో పనిచేసేందుకు సంస్థ 50 ఏళ్ల చరిత్రను స్మరించుకుంటు రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల నందు అక్టోబర్ 25వ తేదీన 50 ఏళ్ల పోరాట స్ఫూర్తి సభని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సభను విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు డి.భరత్, డి.అరుణ్,మౌనిక, సంధ్య. కావేరి తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ క్రికెట్ జట్టుకు భద్రాద్రి కుర్రోడు

## అండర్–14కు ఎంపికైన రిత్విక్



**భద్రాచలం, అక్టోబర్ 23,ప్రజాజ్యోతి:**

అండర్–14జాతీయ క్రికెట్ జట్టుకు భద్రాచలానికి చెందిన రిత్విక్ ఎంపికయ్యాడు. గద్వాల్ జిల్లా కేంద్రంలో జరిగిన ఎంపికలలో నాలుగు మ్యాచ్ లు నిర్వహించగా రిత్విక్ బ్యాటింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో సెలక్టర్లు మొదటి రౌండ్ లోనే ఎంపిక చేసారు . క్రికెట్ పై మక్కువ ఉన్న రిత్విక్ భద్రాచలంలోని బెస్ట్ క్రికెట్ అకాడమిలో సాయితేజ , ఆనంద్ పాల్ ఆధ్వర్యంలో తర్ఫీదు పొందుతున్నాడు. బాల్యం నుండే క్రికెట్ పట్ల ఆసక్తి పెంచుకోవడంతో తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు. ఆటలతో పాటు చదువుల్లోనూ చురుగ్గా ఉండే రిత్విక్ పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో 8వ తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు . మారు మూల ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలానికి చెందిన రిత్విక్ కు అండర్–14 జాతీయ జట్టులో చోటు దక్కడం తో తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



**బూర్గంపాడు, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి :**

టేకులచెరువు గ్రామంలో పలు సమస్యలపై బుధవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు సిపి పార్టీ మండల నాయకులు పాండవుల బిక్షం గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందించారు. గ్రామంలో మిగిలిన సీసీ రోడ్లు. విద్యుత్ స్తంభాలు అవసరమైన చోట లైన్ వైర్లు. గ్రావెల్. రోడ్లు. పుల్లమ్మ వాగుపై. వంతెన నిర్మాణం. అంగన్వాడీ భవనం మంజూరు వంటి తదితర సమస్యలపై. వినతిపత్రం ఇచ్చారు తక్షణమే స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు భూక్యా శ్రీను. తొట్ల ప్రభాకర్. టీడీపీ. నాయకులు. మీడిదొడ్ల. వెంకటేశ్వర్లు. నాయకులు. తోడేటి. వేణు. పాండవుల ప్రభాకర్. సంపత్. తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా దుకాణాల వద్ద జాగ్రత్తలు పాటించాలి




**ఇల్లందు, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:**

బాణాసంచా దుకాణాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను కోరారు. బుధవారం స్థానిక ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ఇల్లందు, టేకులపల్లిలలో దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా దుకాణాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ బాణసంచా దుకాణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలన్నారు. ఫైర్ సేఫ్టీకి సంబంధించిన నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో దీపావళి పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఇల్లందు, టేకులపల్లి సిఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రిలో కేంద్ర కార్యాలయం రూ.3 కోట్లతో నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం

## ఏడాదిలో పూర్తిచేసే అవకాశాలు



**భద్రాచలం అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):**

మావోయిస్టుల ఏరువేతతో పాటు, గంజాయి అక్రమ రవాణాలను అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ, ఆంధ్ర, ఛత్తీస్ఘడ్ సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం వేదికగా ఓ కార్యాలయాన్ని సైతం ప్రారంభించనున్నట్లు తెలుస్తుంది. కార్యాలయం నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయగా నిర్మాణ పనులు త్వరలో చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు భద్రాద్రి పట్టణంలో వార్తలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వెనుక పాత ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సమీపంలో 16 సెంట్ల స్థలంలో జీ+1 ప్రాతిపదికన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ఐపీఎస్ స్థాయి అధికారితో కార్యకలాపాలు నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు . కార్యాలయంతో పాటు సిబ్బంది క్వార్టర్లను సైతం అక్కడే నిర్మించే పనులను కూడా మొదలు పెట్టారు . ఈ పనులను ఏడాదిలో పూర్తి చేసి అధికారికంగా కార్యకలాపాలు సాగించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

# మండల సమస్యలు పరిష్కారం కోరుతూ పాయంకు వినతి



**గుండాల, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి :**

గుండాల మండలంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లకు వినతి పత్రాన్ని ఇచ్చారు బుధవారం నాడు పాయం వెంకటేశ్వర్లు గారికి గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం మాజీ సర్పంచ్ కోరం సీతారాములు ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలలో చీమల గూడెం పోతిరెడ్డిగూడెం వేపలగడ్డ ముత్తాపురం మోదుగుల గూడెం మటన్ లంక తదితర గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించాలని గలవా చీమలగూడెం గ్రామాలలోని ఊర చెరువులను అభివృద్ధి చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్లు వారు తెలిపారు మండలంలోని సమస్యలను ఆయన దృష్టి తీసుకుపోవడంతో పాటు ఉండాల మండల కేంద్రంలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని గుండాల కాలేజీ కాంపౌండ్ వాల్ మంజూరు చేయించాలని కోరినట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎట్టి రాంబాబు పాయం నాగేశ్వరరావు ప్రసాద్ చింతా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ



**ఇల్లందు, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:** మున్సిపల్ పరిధిలోని 7వ వార్డుకు చెందిన కాటిక సాంబశివరావు (44) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దింతో మృతుడి దశదిన కర్మలకు బుధవారం మాజీ వార్డు కౌన్సిలర్ పర్రె శ్రీనివాస్–స్వర్ణలత దంపతులు 25 కేజీల బియ్యం, 10కేజీలమంచినూనెనువారికుటుంబసభ్యులకువితరణగాఅందజేశారు. అందజేశారు. ఈ సందర్భంగా పర్రె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూమనకున్నదాంట్లో నిరుపేదలకు ఎంతోకొంత ఇతరులకు సహాయం చేయడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లంబాడిలకు మంత్రి పదవి ఇవ్వాలి

*** సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులురవి రాథోడ్ డిమాండ్**



**టేకులపల్లి, అక్టోబర్23, ప్రజాజ్యోతి:** భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో జరిగిన మీడియా సమావేశం లో సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లంబాడిలకు మంత్రి వర్గం లో తీసుకొని సమూచిత స్థానం కల్పించి, మంత్రి పదవి ఇవ్వాలని కోర్యారు, రాష్టంలో 12% గిరిజన లంబాడి జనాభా ఉన్నారని అన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి లంబాడి జనాభా ముఖ్య పాత్ర వహించారాని అన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపుగా 8నెలలు గడుస్తున్న లంబాడి సామాజిక వర్గానికి మంత్రి వర్గం లో చోటు ఇవ్వకపోవడం శోచనీయంఅనిఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లంబాడిల పట్ల వివక్షత చూపకుండా వెంటనే మంత్రి వర్గంలో తీసుకొని సమూచిత స్థానం కల్పించాలని అన్నారు,లంబాడి బిడ్డలకు మంత్రి వర్గంలో చోటు ఇవ్వకపోతే రాష్ట్రప్రభుత్వంతో లడాయి చేయడానికి సిద్ధం అని రవి రాథోడ్ అన్నారు.

## రోడ్డు పనులు ఎప్పడో..?

**★ శంకుస్థాపన చేసి రెండు సంవత్సరం**

**★ కాంట్రాక్ట్ నిర్లక్ష్యం.. నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు**

**★ స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపించాలి**



**టేకులపల్లి, అక్టోబర్ 23,ప్రజాజ్యోతి:** మండలంలోని శంభుని గూడెం టీడబ్ల్యూ రోడ్డు నుంచి రాజుతండా వయా గోప్యతండా వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేసి రెండేళ్లు గడిచింది. ఎస్ టీఎస్ డిఎఫ్ 2022–2023 గ్రాంటుతో రూ.1.60 కోట్లతో గత ప్రభుత్వ కాలంలో దాదాపు రెండు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేశారు. కానీ కాంట్రాక్టర్ బండి సత్యనారాయణ నిర్లక్ష్యంతో ఈరోజు వరకు పనులు ప్రారంభించకపోవడంతో రాజు తండా, గోప్యతండా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో అనేక రోగాలా బారిన పడి ఇబ్బందులు పడుతున్నాం అని ప్రజలు ఆరోపిస్తున్నారు.దీనితో కనీసం 108అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవ తీసుకొని నిర్లక్ష్యం వహిస్తున్న ఆ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని రోడ్డు పనులు త్వరగా చేపించాలని గ్రామస్తులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి.రాజు,భద్రు, బాలు,సోమని,జంకిలాల్, కొర్ర.రమేష్,నరేష్గ్రామ పెద్దలు,యువకుల,మహిళలు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీ

**★ ఆగస్టు నెలలో అందించాల్సిన చేప పిల్లలను అక్టోబర్ లో పంచుతారా...!**

**★ అధికారులపై మండిపడుతున్న రైతులు**

**★ సొసైటీ రైతుల తరపున మాట్లాడిన లక్కినేని సురేందర్**





**టేకులపల్లి, అక్టోబర్23, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలో బుధవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో బేతంపూడి మత్స్య శాఖ సొసైటీలకు చేపపిల్లలు పంపిణీ చేశారు. మండలంలోని 31 చెరువులకు 62.50హెక్టార్లకుగాను 2 లక్షల 43 వేల 750 పిల్లలను సొసైటీ రైతులకు పంపిణీ చేశారు.చేప పిల్లల పంపిణీపైరైతులఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.ఆగస్టు నెలలో ఇవ్వాల్సిన చేప పిల్లలుఅక్టోబర్ నెలలో ఇస్తుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడిస్తే ఎదుగుదల ఉండదని, వాటికి వేసే మేత కూడా ఇప్పటికే చెరువులో ఉండే పెద్ద చేపలు తిని, పిల్లలకు ఆహారం అందదని అంటున్నారు.ఆ శాఖ అధికారులు మాత్రం పిల్లలు సరఫరా చేసే గుత్తేదారు చేసిన ఆలస్యంతోనే రైతులకు సకాలంలో ఇవ్వలేకపోయామని అంటున్నారు. తీసుకొచ్చిన చేప పిల్లలు ఉదయాన్నే ఇవ్వకుండా, సాయంత్రం వరకు వాహనంలోనే మండుటెండలో ఉంచడం వలన చేప పిల్లలు దెబ్బతింటాయని హడావిడిగా పంపిణీ చేయడంపై రైతులు మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల తర్వాత పంపిణీ చేయడం వలన ఉపయోగం లేదని అంటున్నారు.రైతులతరపునలక్కినేని సురేందర్ మాట్లాడుతూ అదనులో చేయాల్సిన వ్యవసాయంఅంటే వర్షాకాలంలో చేయాల్సిన పంట, వేసవికాలంలో వేస్తే పంట దిగుబడి వస్తుందా అలాగే అదనులో వేయాల్సినచేపపిల్లలనుసకాలంలోవేయాలి అలావేయనియెడలపిల్లలఎదుగుదల లేక సొసైటీ రైతులకు అన్యాయం జరుగుతుందని వారుఆరోపించారు. అయితే ప్రభుత్వం మూడు నెలలుగా చేప పిల్లలను పంపించి చేయకపోవడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు.ఇదేనా ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు.ఇలా అయితే రైతులుఎలా బాగుపడతారు అని అన్నారు. చేప పిల్లలను ఉచితంగా ఇస్తున్నామని నేపంతో రెండు అంగుళాలు ఉండాల్సిన చేప పిల్ల, అంగలం చేపకి ఇవ్వడంఏమిటని అధికారులను అడిగారు. అధికారాన్ని నుంచి ఎటువంటిస్పందనలేదు అని తెలిపారు.ఈ పంపిణీంలోతహసీల్దార్ నాగ భవాని, ఎంపీడీఓ రవీందర్ రావు, ఎంపీఓ గణేష్ గాంధీ,మత్స్యశాఖఏడీఏ మహ్మద్ ఇంతియాజ్ ఖాన్, మత్స్య శాఖ సిబ్బంది,మత్స్య శాఖ సొసైటీ చైర్మన్, బేతంపూడి సొసైటీ చైర్మన్, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి!



**కొత్తగూడెం,లక్ష్మీదేవి పల్లి అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి ):** కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి మండల తాహాశీల్దార్ గారికి వినతి పత్రం అందజేస్తున్న,న్యూడెమోక్రసీ పెద్దా చంద్రన్న పార్టీ,జిల్లా నాయకులు!రైతాంగ సమస్యలపై అక్టోబర్ 28న చలోకలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి!అఖిల భారత రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం పిలుపులో,భాగంగా ఈ రోజున లక్ష్మీదేవి పల్లి మండలం తాహాశీల్దార్ కార్యాలయం ముందుట, (ఏ ఐ కే ఎం ఎస్ )ఆధ్వర్యంలో, ధర్నా, తాహాశీల్దార్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం(ఏ ఐ కె ఎమ్ ఎస్) జిల్లా కోశాధికారి చర్ప కృష్ణ అధ్యక్షతన జరిగిన మీటింగ్ ఉద్దేశించి, జిల్లా నాయకులు కందగట్ల సురేందర్,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పరబో యిన రాంమ్మూర్తి లు–మాట్లాడుతూఆరుగాలంకష్టపడిపండించినపంటలకుకనీసమద్దతు ధరరాకరైతులుతీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నేడు దేశ వ్యాప్తంగా ఉంది. అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిణామాలు చూస్తున్నాం. ప్రభుత్వాలు రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అని అంటున్నాయి కానీ అచరణలో రైతుల అభివృద్ధికి వ్యవసాయ అభివృద్ధి కి తగిన చర్యలు తీసుకోవడం లో విఫలం అవుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 10 నెలల కాలం దాటింది.100 రోజుల్లో ఆరు గ్యారంటీ హామీలు అమలు చేస్తామని చెప్పి అమలు చేయడంలో విఫలం అయింది. రెండు లక్షల రుణమాఫీ తక్షణం అమలు చేస్తామని చెప్పి ఆగస్టు నెల దాకా పోడిగించి నేటికీ పూర్తిగా అమలు చేయలేదు. రుణమాఫీ కాక రాష్ట్ర వ్యాప్తంగా పదుల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇంకా రుణమాఫీ కోసం వ్యవసాయ అధికారుల చుట్టూ, బ్యాంకు ల చుట్టు రైతులు తిరుగుతున్న దుస్థితి ఉంది. అనేక కోర్రిలు పెట్టి రుణమాఫీ ఎగ్గొట్టే పద్ధతిలోనే నేటికీ ప్రభుత్వం ఉంది. కౌలు రైతులను ఆదుకోవడంలో విఫలం అయింది. పెట్టుబడి సాయం డబ్బులు రెండు పంటల కాలం అయిన నేటికీ రైతులకు ఇవ్వలేదు. సమగ్ర వ్యవసాయ విధానం అమలు చేయడం లేదు. సన్న రకం ధాన్యానికి మాత్రమే 500/భోనస్ ఇస్తామని అంటున్నారు. మిగిలిన దోడ్డు రకం ధాన్యానికి బోనస్ ఇవ్వడం లేదు. అన్ని రకాల ధాన్యానికి, భోనస్ ఇతర పంటలు మద్దతు ధరను కల్పించాలని (AIKMS )గా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో ప్రధానంగా వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, చెరకు, పసుపు, సోయా పంటలు రైతులు ప్రధానంగా పంపిస్తారు. పండించిన పంటలకు మద్దతు ధర రాక రైతులు అప్పుల పాలు అవుతున్నారు. ప్రభుత్వం సరైనసమయంలోకోనుగోలుకేంద్రాలుఏర్పాటుచేయకపోవడంతోరైతులుదళారులను ఆశ్రయించి నష్ట పోతున్నారు. అన్ని రకాల పంటలను ప్రభుత్వం కోనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. మార్కెట్ యార్డులో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. డిమాండ్స్ 1)సన్న రకం వరి ధాన్యం తో పాటు ఇతర దోడ్డు రకం వరి ధాన్యానికి కూడ 500/భోనస్ ఇవ్వాలి. 2)పత్తి,కింటాకు 10,000 రూపాయలు ఇవ్వాలి.మొక్కజొన్నకు క్వింటాకు 4000రూపాయలు ఇవ్వాలి!మిరప,పసుపు,మిర్చి,చెరకు,సొయాబిన్ పంటలకు మద్దతు ధర కల్పించాలి. 3)రాష్ట్ర వ్యాప్తంగా కోనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలి. కోనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలి. 4)2లక్షల రుణమాఫీ అమలు కానీ రైతులు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. తక్షణం వారికి రుణమాఫీ అమలు చేయాలి. 5)వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేలు రూపాయాలు ఇస్తామని హామీ ఇచ్చిన అమలు కాలేదు. వారికి వెంటనే 12వేల రూపాయాలు ఇవ్వాలి 5)కౌలు రైతులను గుర్తించి వారికి రుణమాఫీ, పెట్టుబడి సాయం అందేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలి 6)పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి. భూమిలేని నిరుపేదలకు భూములు ఇవ్వాలి 6)ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను తక్షణం అమలు చేయాలి 7)మహిళలకు ఇస్తామని చెప్పి న 2500/ హామీ, వృద్ధులు, వికలాంగులకు పెంచి ఇస్తామని చెప్పిన పెన్షన్లు వెంటనే ఇవ్వాలి 8)కనీస మద్దతు ధరల చట్టం తీసుకురావాలి 9)వ్యవసాయ సమగ్ర విధానం తీసుకురావాలి 10)రైతులకు విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం ఉచితంగా అందించాలి 11)పంటల భీమా పథకం అమలు చేయాలి 12)వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి, కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పే కుట్రలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలి 13)ఇండ్లు లేని పేదలకు, ఇండ్ల స్థలాలను కేటాయించి, డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించాలని తదితర విషయాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లూరి సుగుణ,వీరమల్ల ఉమ, భూక్య కిషన్,బానోత్ రాజేష్,వీరమల్ల మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం





**ఇల్లందు, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. బుధవారం మండలంలో పలు పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని మామిడి గూడెం పంచాయతీలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకటాపురం వరకు డియంఎఫ్టి నిధులైన రూ. 30 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం, రేపల్లెవాడ పంచాయతీలో రేపల్లెవాడ నుండి కట్టుగూడెం రోడ్డు పై డియంఎఫ్టి నిధులైన రూ. 40 లక్షల వ్యయంతో కాల్వట్టు నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ముకుందాపురం నుండి ఒడ్డుగూడెం రోడ్డుపై డియంఎఫ్టి నిధులైన రూ. 50 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. గతంలో గడప గడప కాంగ్రెస్ ప్రచారం తిరిగినప్పుడు పంచాయతీలో పర్యటించిన సమయంలో రోడ్లు లేక అనేక అవస్థలు పడుతున్నామని ప్రజలు వాపోయారన్నారు. గత పాలకులు తమ పంచాయతీలలో ఎటువంటి అభివృద్ధికి తోడ్పడలేదని తన దృష్టికి రావడంతో పంచాయితీ సమస్యలు తీర్చేయడం కోసం బీటీ రోడ్లు, కాల్వట్టు నిర్మాణం పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ రామ్ కిషన్, ఏఈ రాజు, యంపిడిఓ దన్ సింగ్, యంపిఓ చిరంజీవి, ఏపియం దుర్గారావు, మాజీ ఎంపీపీ చీమల నాగ రత్నమ్మ, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మండల అధ్యక్షులు పులి సైదులు, సెక్రటరీ ఆరేం కిరణ్, మాజీ ఎంపీటీసీలు పూనెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచ్ పాయం లలిత, నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, కాకాటి భార్గవ్, బంది ఆనంద్, తాటి బిక్షం, జానీ, బానోత్ శారద తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతో బలమైన పారిశ్రామిక సంబంధాలు

**–సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నేతలకు శిక్షణ, అవగాహన తరగతులు**

**–4 రోజుల పాటు హైదరాబాద్ ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఫ్యాకల్టీలతో తరగతులు**

**–సింగరేణి వ్యాప్తంగా పాల్గొంటున్న 30 మంది నాయకులు**

**కొత్తగూడెం (సింగరేణి), అక్టోబరు 23, ప్రజాజ్యోతి:**



పారిశ్రామిక చట్టాలు, పనిచేస్తున్న పరిశ్రమపై కార్మిక సంఘాలకు పూర్తి అవగాహన ఉంటే మంచి పారిశ్రామిక సంబంధాలు కొనసాగుతాయని ఇవి కంపెనీని నిర్మాణాత్మకంగా ముందుకు నడిపించడంలో ఎంతగానో దోహదపడతాయని సింగరేణి జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్), చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎస్.డి.ఎం.సుభాని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ లోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల ప్రతినిధులకు ఏర్పాటుచేసిన ప్రత్యేక శిక్షణ, అవగాహన శిబిరం ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. 135 సంవత్సరాల సింగరేణి చరిత్రలో ఎదుగుదలలో సింగరేణి కార్మిక సంఘాల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. చట్టాల పైన, వివిధ రకాల పాలసీల పైన కార్మిక నాయకులకు అవగాహన ఉంటే వివిధ సమస్యలపై యాజమాన్యంతో సంప్రదించే సమయంలో అది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్మిక సంఘాలు, యాజమాన్యం బలంగా ఉన్నప్పుడే సంస్థ మరింత పటిష్టంగా ముందుకు వెళ్లగలుగుతుందన్నారు. అనంతరం గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ మాట్లాడుతూ అనేక మంది కార్మికుల ప్రాణత్యాగం ఫలితంగా సింగరేణి సంస్థ దశాబ్దాల కాలంగా దేశానికి సేవలందిస్తూ ఈ స్థాయికి ఎదిగిందన్నారు. కార్మిక సంఘాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ సమైక్యంగా ముందుకుపోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వివిధ రకాల చట్టాలపై అవగాహన కలిగించడానికి యాజమాన్యం ఇటువంటి శిక్షణా తరగతులు ఏర్పాటు చేయటం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం ప్రాతినిధ్య కార్మిక సంఘం (ఐఎన్టియుసి) సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో కార్మిక సంఘాలను పరిగణనలోకి తీసుకొని ప్రోత్సహిస్తే పారిశ్రామిక సంబంధాలు మరింత బలపడతాయన్నారు. సింగరేణి సంస్థ ప్రగతి పథంలో పురోగమించాలంటే కార్మిక సంఘాలు, యాజమాన్యం ఎటువంటి విభేదాలు లేకుండా కలిసి పనిచేయాల్సి ఉంటుందని, ఈ తరహా శిక్షణ తరగతులు యువనాయకులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం సింగరేణి జనరల్ మేనేజర్ (పర్సనల్), పారిశ్రామిక సంబంధాలు కవిత నాయుడు మాట్లాడుతూ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఎన్నికల తర్వాత, గత సెప్టెంబర్ 9వ తేదీన సంఘాలకు ధ్రువీకరణ పత్రాలను అందజేయడం జరిగిందని, కార్మిక సంఘాల నాయకులకు ఈ తరహా శిక్షణ కార్యక్రమాలు మంచి విజ్ఞానాన్ని అందిస్తాయని, కార్మిక శ్రేయస్సు, కంపెనీ అభివృద్ధి దృష్ట్యా ఇవి ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉన్నాయన్నారు. అనంతరం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ రామేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, దీనికి కార్మిక సంఘాల తోడ్పాటు కూడా ఎంతో అవసరమన్నారు. కార్మిక నాయకులకు అన్ని విషయాల పైన సమగ్ర అవగాహన కలిగించడం కోసమే ఈ తరగతులు నిర్వహిస్తున్నారని, ఇవి నిత్యజీవితంలో సవాళ్లను ఎదుర్కోవడానికి కూడా ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుండి గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలకు చెందిన మొత్తం 30 మంది ప్రతినిధులు ఈ శిక్షణ శిబిరంలో హాజరయ్యారు. సింగరేణి అభివృద్ధిలో కార్మిక సంఘాల పాత్ర, జెబిసిసిఐ, సింగరేణి చట్టాలపై అవగాహన, వివిధ రకాల లేబర్ పాలసీలు, అనుభవాలు, రక్షణ చర్యల్లో కార్మిక సంఘాల చొరవ వంటి అనేక విషయాలపై నాలుగు రోజులపాటు ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాతో పాటు పలు ప్రముఖ కళాశాలలకు చెందిన ప్రొఫెసర్లు, మైనింగ్ మేధావులు పై అంశాల పైన ప్రత్యేక అవగాహన తరగతులు తీసుకోబోతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కోర్సు డైరెక్టర్ కె.జె.అమర్నాథ్, సింగరేణి ఏజీఎం లక్ష్మి నారాయణ, డీజీఎంలు అజయ్ కుమార్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూలో దళారీలకు ఆస్కారం లేదు !

**–సర్టిఫికెట్ ఏదైనా విచారణ లేకుండా మంజూరు కాదు**

**–దళారులతో అధికారులకు ఎటువంటి సంబంధం లేదు**

**–22 ఏళ్ల నాటి సర్టిఫికెట్ కార్యాలయానికి రాలేదు. !**

**ఇల్లందు, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:**

ఇల్లందు రెవెన్యూ కార్యాలయంలో ఎటువంటి సర్టిఫికెట్ అయినా విచారణ లేకుండా మంజూరు అవ్వదు. దళారుల మాటలతో దస్త్రాలు మంజూరు అవుతాయనే ఆరోపణలు అవాస్తవం. ప్రతి సర్టిఫికెట్ మంజూరుకు అందుకు సంబంధించిన పూర్తి ఆధారాలుంటేనే విచారణ జరిపి మంజూరు చేస్తారు. అప్లికేంట్స్ దళారులను సంప్రదించినంత మాత్రాన తప్పుడు ధ్రువీకరణ పత్రాలు మంజూరు కావనేది వాస్తవం.

# ఘనంగా హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలు



**ఇల్లందు టౌన్, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:**

సినీ హీరో, రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలను బుధవారం లలిత థియేటర్ లో ఘనంగా నిర్వహించారు. థియేటర్ మేనేజర్ తో భారీ కేక్ కటింగ్ చేసి ప్రభాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ భద్రాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు బంగారు శ్రీనివాసరావు, అభిమానులు వీర, రాజు, అబ్బాస్, సత్తి, సంతు, నాగరాజు, కొబ్బరి శివ, రమేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కరిసల బోడుకు రక్షణ ఎక్కడ..?


**– భారీ యంత్రాలతో మట్టి తరలింపు**

**– చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**









**పాల్వంచ, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి:**

పాల్వంచ వ్యాప్తంగా ఏళ్లనాటి గుట్టలు కనుమరుగయ్యే దశకు చేరుకున్నాయని కళ్ళకు కనిపిస్తుంది. ఏజెన్సీ ప్రాంత అడవుల నుండి సహజ సంపద అడ్డుగోలుగా తరలిపోతుందనే ఆరోపణలు ఉన్నాయి. అధికార యంత్రాంగాన్ని మచ్చిక చేసుకున్న కొందరు గుత్తేదారులు నిబంధనలకు విరుద్ధంగా మట్టి, ఇసుక యదేచ్చగా రాత్రింబవళ్లు తరలిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఫలితంగా రూ.కోట్ల విలువైన సంపదకు రెక్కలు వచ్చాయని విమర్శలు లేకపోలేదు. గత నెల రోజులుగా మండల పరిధి యానంబైలు, మొండికట్ట ప్రధాన రహదారి పక్కన గల కరిసెల బోడును అక్రమార్కులు భారీ యంత్రాల ద్వారా తవ్వకాలు చేస్తున్నారని తెలుస్తుంది. ప్రోక్లైన్ లతో మట్టిని తవ్వి, లారీల ద్వారా తరలిస్తున్నట్లు సమాచారం. అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లినప్పటికీ స్పందన లేదనేది స్పష్టం అవుతుంది. బుధవారం పట్టపగలు బాహాటంగా మట్టి రవాణా చేపట్టినట్టు అర్థమవుతుంది. స్థానిక ప్రజలు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించకపోవడంతో విలేకరుల దృష్టికి తీసుకెళ్లారు. దొడ్డిదారిన తరలుతున్న అక్రమ మట్టి, ఇసుక రావాణాకు చెక్ పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.